*Dear students,*

*Due to these unexpected holidays and postponement of public exams, I took this initiative to conduct online examinations to make ease Social Studies as per the new examination pattern. We have 22 lessons in our text book. I am conducting a test for each lesson every day for 25 marks in the new examination pattern. Paper – I (1-12 Lessons) Paper – II (13- 22 Lessons) . Online Test will be conducted as per the below schedule.*

| Date | Paper | Test on the lesson |
|---|---|---|
| 11-04-2020 | I | India : Relief Features |
| 12-04-2020 | II | The world between wars 1900-1950 Part I |
| 13-04-2020 | I | Ideas of Development |
| 14-04-2020 | II | The world between wars 1900-1950 Part II |
| 15-04-2020 | I | Production and development |
| 16-04-2020 | II | National Liberation Movements in colonies |
| 17-04-2020 | I | Climate of India |
| 18-04-2020 | II | National Movement in India – Partition & Independence |
| 19-04-2020 | I | Indian Rivers and Water resources |
| 20-04-2020 | II | The making of Independent India's Constitution |
| 21-04-2020 | I | The People |
| 22-04-2020 | II | Independent India ( the first 30 Years) 1947-77 |
| 23-04-2020 | I | People and Settlement |
| 24-04-2020 | II | Emerging Political Trends 1977 to 2000 |
| 25-04-2020 | I | People and Migration |
| 26-04-2020 | II | Post – war World and India |
| 27-04-2020 | I | Rampur: A Village Economy |
| 28-04-2020 | II | Social Movements in our times |
| 29-04-2020 | I | Globalisation |
| 30-04-2020 | II | Citizens and the Governments |
| 01-05-2020 | I | Food Security |
| 02-05-2020 | II | Sustainable development. |
| 03-05-2020 | I | PAPER - I |
| 04-05-2020 | II | PAPER - II |

*The Question paper will be posted on* https://www.bestsocialteacher.com/daily-test-for-x-class in www.bestsocialteacher.com *everday. The key for the question paper will be posted on the third day in* https://www.bestsocialteacher.com/key-for-daily-tests *, Hence I request to read the lesson and write the test on a paper and send it to your respective teachers for suggestions. You can also verify your answers with the key posted on third day. I wish you all the best. Stay Home. Stay Secured. Please share the links of this website to your near and dear who are going to attend exams soon.*

*Thanking you.*



*Yours,*

*KSV KRISHNA REDDY, GHM, ZPHS,GANTI*
*EAST GODAVARI, 9492146689.*
*SRP, TEXT BOOK WRITER.*

Don't post in any other websites. www.bestsocialteacher.com

# గ్రాండ్ టెస్ట్ - 2

## సాంఘిక శాస్త్రం: పేపరు – II (తెలుగు మాధ్యమం)

తరగతి : X (గరిష్ట మార్కులు:50) సమయం: 2.45 hours.

**విద్యార్థులకు సూచనలు :**

ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 నిముషాలు, జవాబులు రాయడానికి 2.30 గం. సమయం కేటాయించబడింది.
అన్ని ప్రశ్నలకు సమాధానాలను సమాధానపత్రాలలో రాయండి.
ఈ ప్రశ్నపత్రంలో మొత్తం 4 విభాగాలు (సెక్షన్ లు) ఉంటాయి.
అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా రాయాలి.
సెక్షన్-4 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

### సెక్షన్- I

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు 12 x ½ = 6

1. నర్మదా బచావో ఆందోళన నాయకురాలు ఎవరు?
2. ఈ క్రింది సంస్థలలో భిన్నమైనది గుర్తించండి.
*ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ, ఐక్యరాజ్యసమితి, ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ.*
3. క్రింది వాటిలో సరికాని జతను గుర్తించి వ్రాయండి.
*ఆధునిక చైనా నిర్మాత - సన్-యట్-సేన్*
*లాంగ్ మార్చ్ - మావో జెడాంగ్*
*పర్యావరణ ఉద్యమనేత - షియాంగ్ కైషెక్*
4. *"ఒక పిచ్చివాడి చేతిలో తుపాకీకి నేను బలి కావలసి వస్తే, నవ్వుతూ అందుకు సిద్ధమవుతాను. నాలో ఎటువంటి కోపమూ ఉండకూడదు. నా హృదయంలో, పెదాల మీద దేవుడే ఉండాలి."* ఈ వ్యాఖ్య చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు ఎవరు?
5. "నాకొక కల ఉంది" ఈ పేరుతో ప్రసంగాన్ని ఇచ్చిన నాయకుడు ఎవరు?
6. యు.ఎస్.ఎస్.ఆర్. ను విస్తరించుము.
7. బి.ఆర్.అంబేద్కర్ నిర్వహించిన పదవులకు సంబంధించి క్రింది సమాచారాన్ని పూరించండి.
*చైర్మన్ - రాజ్యాంగ ముసాయిదా కమిటీ*
*కేంద్ర క్యాబినెట్ మంత్రి - ?*
8. క్రింది చిత్రములోని స్వాతంత్ర్య సమరయోధుని గుర్తించి అతడు నడిపిన సేన పేరును వ్రాయుము.



సాంఘిక శాస్త్రం సమున్నతం
www.bestsocialteacher.com

9. మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి ఎవరు?
10. ఇవ్వబడిన దేశాలను అవి ఉన్న స్థానం ఆధారంగా ఉత్తర నుండి దక్షిణ కు అమర్చండి.
ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్.
11. 1952 నుండి 1990 వరకు భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన ఈ క్రింది వ్యక్తులను కాలక్రమంలో అమర్చండి.
లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, నెహ్రూ, మొరార్జీదేశాయ్
12. 1998-2004 మధ్య నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రానికి చెందినది?

*1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు*

| నేషనల్ ఫ్రంట్ 1989-1990 | యునైటెడ్ ఫ్రంట్ 1996-1998 | నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ 1998-2004 |
|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు: జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకె ఎన్‌సి) | అధికారంలో ఉన్న పార్టీలు: జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, సిపిఐ, ఎజిపి, డిఎంకె, ఎంజిపి, | అధికారంలో ఉన్న పార్టీలు: జెడియు, ఎస్ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్, శివసేన |
| మద్దతునిచ్చిన పార్టీలు: సిపిఎం, సిపిఐ, బిజెపి | మద్దతునిచ్చిన పార్టీలు: సిపిఎం | మద్దతునిచ్చిన పార్టీలు: టిడిపి |

Don't post in any other websites. www.bestsocialteacher.com

సెక్షన్- II

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 8 x 1 = 8

13. ఈ క్రింది రాజకీయ సంస్థలను అవి ఏర్పడిన సంవత్సరాలను బట్టి కాలక్రమంలో అమర్చండి.
*ముస్లింలీగ్ పార్టీ,హిందూ మహాసభ, భారత జాతీయ సైన్యం, భారత జాతీయ కాంగ్రెస్*

14. భారత రాజ్యాంగం ఏ తేదీన అమలులోనికి వచ్చినది?

15. ఈ క్రింది చిత్రంలో ఇవ్వబడిన వ్యక్తికి సంభందించిన అంశాలను గుర్తించి జవాబు పత్రంలో వ్రాయండి.



* జాతి పిత
* మొదటి ప్రధానమంత్రి
* యు ఎస్ ఎస్ ఆర్ లోని కమ్యూనిస్తు విప్లవం వల ప్రభావితుడయ్యాడు.
* మొదటి రాష్ట్రపతి

16. ఏకపార్టీ ఆదిపత్యం అనగానేమి?

17. ఇవ్వబడిన ఆఫ్రికా పటంలో గుర్తించబడిన దేశం పేరేమిటి?



www.bestsocialteacher.com

18. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కలిగిన దేశాలు ఏవి?

19. 1945 మార్చిలో అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ "యుద్ధం వలన మనం ప్రపంచంలో కెల్లా శక్తివంతమైన దేశాలుగా ఆవిర్భవించాం" అని చెప్పారు. ఈ అంశం గురించి వ్యాఖ్యానించండి..

20. అప్పీలేట్ అధికారి అంటే ఎవరు?

సాంఘిక శాస్త్రం సమున్నతం

సెక్షన్- III

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 8 x 2 = 16

21 . రాజ్యాంగం లోని అధికరణలను ఎలా సవరిస్తారు?

22. సమాచారం అంటే ఏమిటి?


23. సైనిక ఒప్పందాలతో అగ్రరాజ్యాలు ఎలా లాభపడ్డాయి?

24. వియత్నాంతో యుద్ధంలో పోరాడేందుకు సైన్యంలో చేరటానికి వేలాది పౌరులు నిరాకరించారు. ఎందుకు?

సాంఘిక శాస్త్రం సమున్నతం

Don't post in any other websites. www.bestsocialteacher.com


25. ఇవ్వబడిన పటం పరిశీలించి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.




a) జపాన్ ఆధీనంలో ఉన్న చాలా ప్రాంతాలు ఏ సముద్రంలో ఉన్నాయి?

b) భారతదేశపు సరిహద్దుల్లో ఉన్న ఏ దేశాన్ని జపాన్ ఆక్రమించింది?

26. ఈ చిత్రంలో ఉన్న జంతువును గుర్తించండి. ఆ జంతువుతో సంబంధం కలిగిన ఉద్యమం ఏమిటి? ఆ ఉద్యమం ఎందుకు వచ్చింది?



సాంఘిక శాస్త్రం సమున్నతం

www.bestsocialteacher.com

27. భారత ప్రభుత్వానికి పి.వి.నరసింహారావు కాలములో అంతర్జాతీయ ద్రవ్యనిధి ఏఏ వ్యవస్థాగత మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేసింది?

సాంఘిక శాస్త్రం సమున్నతం

28. అత్యవసర పరిస్థితి కాలంలో ఏవిధమైన వ్యవస్థాగత మార్పులు వచ్చాయి?

Don't post in any other websites. www.bestsocialteacher.com

## సెక్షన్- IV

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.

2. ప్రతీ ప్రశ్నకూ అంతర్గత ఎంపిక కలదు. వాటి నుండి ఒకటి ఎంపిక చేసుకొని రాయవలెను.

3. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు **5 x 4 = 20**

29. రెండు ప్రపంచ యుద్ధాల కారణాల మీద క్లుప్తంగా వ్రాయండి.

(లేదా)

సాధారణ ప్రజల జీవితాలను దేశ విభజన ఏవిధంగా ప్రభావితం చేసింది?


30. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో సామాజిక, ఆర్థిక మార్పులు తీసుకురావటానికి ఏ చర్యలు చేపట్టారు?

(లేదా)

ఈ క్రింది పేరాను చదివి వ్యాఖ్యానించండి.

"అమెరికాలోని అధ్యక్షవ్యవస్థ ప్రభుత్వంలో కార్యనిర్వాహక వర్గానికి అధిపతిగా అధ్యక్షుడు ఉంటాడు. పరిపాలన బాధ్యత అతని క్రింద ఉంటుంది. ముసాయిదా రాజ్యాంగంలోని అధ్యక్షుడు బ్రిటీష్ రాజ్యాంగంలోని రాజు స్థానంలో ఉంటాడు. అతడు రాజ్యానికి అధిపతే కాని, కార్యనిర్వాహక వర్గానికి కాదు. అతడు దేశానికి ప్రాతినిధ్యం వహిస్తాడే కాని, దేశాన్ని పాలించడు. అతడు దేశానికి ప్రతీక. పరిపాలనలో అతడి స్థానం అలంకారప్రాయం."

31. ఇవ్వబడిన కాలనిర్ణయ పట్టికను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.




a) ఏ దేశంలో సోషలిజంపై చర్చలు జరిగాయి?

b) కోమిన్ టర్న్ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం ఏమిటి?

c) ఏ సంవత్సరంలో రక్తసిక్త ఆదివారం జరిగింది?

d) పౌరయుద్ధం అంటే ఏమిటి?

సాంఘిక శాస్త్రం సమున్నతం

**(or)**

క్రింది రాజ్యాంగ సవరణల పట్టికను పరిశీలించి మీ విశ్లేషణను వ్రాయండి.




www.bestsocialteacher.com

సాంఘిక శాస్త్రం సమున్నతం

Don't post in any other websites. www.bestsocialteacher.com

32. 20వ శతాబ్దం చివరినాటికి ఒక్కదేశమే ప్రపంచం మీద పెత్తనం వహిస్తోంది. ఈ నేపథ్యంలో అలీనోద్యమం పాత్ర ఏమై ఉంటుంది?

(లేదా)

మన పాఠ్య పుస్తకంలో భోపాల్ గ్యాస్ దుర్ఘటన గురించి చదివి యున్నాము. ఇటీవల విశాఖపట్నంలో పాలిమర్స్ కంపెనీలో ట్యాంకు నుండి గ్యాసు లీకయిన ఇటువంటి సంఘటన జరిగింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నీవు చేసే సూచనలేమిటి?.

33. మీకు ఇవ్వబడిన ప్రపంచపటంలో ఈ క్రిందివాటిని గుర్తించండి.

Group – A


1. ఆఫ్రికా ఖండంలో అత్యంత దక్షిణం వైపున ఉన్న దేశం
2. మంచూ చక్రవర్తులతో పాలించబడిన దేశం
3. హో.చి.మిన్హ్ ఈ దేశపు నాయకుడు
4. రష్యాకు చెందిన ఆయుధ నిల్వలను అమెరికా ఈ దేశంలో గుర్తించినది.

(లేదా)

Group – B

1. ఇంగ్లాండ్
2. యు.ఎస్.ఎ.
3. జపాన్
4. జెనీవా

(or)



సాంఘిక శాస్త్రం సమున్నతం

# VISIT BEST SOCIAL TEACHER WEBSITE DEDICATED FOR EXCELLENCE IN SOCIAL STUDIES





**Click on** this underlined weblink క్రింద గీత గీయబడిన వెబ్ లింక్ పై

**క్లిక్** చేయండి. మీకు నచ్చిన pdf డౌన్లోడ్ చేసుకోండి.

www.bestsocialteacher.com

డైలీ టెస్ట్ ల కోసం TM/EM link

https://www.bestsocialteacher.com/daily-test-for-x-class

డైలీ టెస్ట్ ల సమాధానాల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/key-for-daily-tests

పదవ తరగతి పరీక్షా పత్రాల బ్లూ ప్రింట్ కోసం, వివరణ వీడియో కోసం TM/EM

https://www.bestsocialteacher.com/ssc-new-blue-print-social-studies-a

పదవ తరగతి సోషల్ స్టడీస్ మెటీరియల్స్ కోసం TM/EM

https://www.bestsocialteacher.com/materials-of-all-classes

చాప్టర్ల వారీగా ఇంపార్టెంట్ ప్రశ్నల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/chapter-wise-imp-questions-10-th-cl

మ్యాపింగ్ స్కిల్స్ కోసం TM/EM vedios

https://www.bestsocialteacher.com/mapping-skills

సోషల్ బిట్ బ్యాంకుల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/bit-banks

సమాచార నైపుణ్యాల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/information-skills

సోషల్ స్టడీస్ లో విద్యార్థులకు వచ్చే సందేశాల కోసం

https://www.bestsocialteacher.com/doubts-in-social-studies

సప్తగిరి చానల్ సాంఘిక శాస్త్ర విద్యామృతం వీడియోల కోసం

https://www.bestsocialteacher.com/saptagiri-vidyamrutham-social-studi

# All the best for your exams

This Whatsapp group is for Social Studies teachers only

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. అసంబద్ధ స్టిక్కర్లు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరుకు మాత్రమే తమ వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను. గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. ఉపాధ్యాయినిలను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.

www.bestsocialteacher.com

- అడ్మిన్ నెంబరు 9492146689 ను మీ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకొనవలెను. (ముఖ్యమైన సందేశములు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్థ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు.
- సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు గ్రూపులో పంచరాదు.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో తెలియకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబంధించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం. మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరలా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు. పదవీ విరమణ పొందే వారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరలా చేర్చకుండా ఉండేందుకు.

www.bestsocialteacher.com

FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, GANTI, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**



సాంఘిక శాస్త్రం సమున్నతం

This Whatsapp group is for Social Studies teachers only

This Whatsapp group is for Social Studies teachers only

This Whatsapp group is for Social Studies teachers only